# ఏపీపీఎస్సీ నియామకాల్లో రూల్-7 తొలగింపు

**ఈనాడు, హైదరాబాద్:** ఏపీపీఎస్సీ ఉద్యోగ నియామకాల నిబంధనల్లో రూల్-7ను తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. రూల్-6 ప్రకారం ఏపీపీఎస్సీ ఉద్యోగ నియామక పోటీపరీక్షలు రాసి ఎంపికైన అభ్యర్థులు.. ఉద్యోగాల్లో చేరకుండా ఉంటే ఆ ఖాళీల్ని తదుపరి నోటిఫికేషన్‌కు కలుపుతారు. రూల్-7 ప్రకారమైతే ఉద్యోగాల్లో చేరని వారు ఉంటే ప్రాధాన్య క్రమంలో ఉన్న ఇతరులతో భర్తీచేయాలి. ఈ నిబంధన అమలుకు ప్రతిబంధకాలు ఎదురవుతున్నందున దీనిని తొలగించాలని ఏపీపీఎస్సీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ సానుకూలంగా ఉత్తర్వులు జారీచేసింది.